జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761


epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 19-6-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 373 పేజీలు: 4 వెల : రూ.7




## పోలీసుల బదిలీల జాబితా..

# 22న విడుదల




* ఎవరెవరు ఎక్కడికి అన్న జాబితా సిద్ధం
* అన్ని స్టేషన్ల నుంచి ఖాళీలు, ఐదేళ్లు నిండిన వారి నివేదిక
* యోగా దినోత్సవం తర్వాత రోజునే ట్రాన్స్‌ఫర్లు
* పాఠశాలలు తెరుచుకోవడంతో బదిలీల కోసం పోలీసుల వెయిటింగ్
* జిల్లా కేంద్రంలో పాతుకుపోయిన కొందరు పోలీసుల్లో గుబులు
* బదిలీ కాకుండా అధికారుల చుట్టూ కొందరు ప్రదక్షిణలు
* సిఫార్సు లేఖలు పక్కన పెట్టేసిన జిల్లా పోలీస్ బాస్

**శ్రీకాకుళం క్రైం, జూన్ 18 (వార్త):** జిల్లాలో ప్రతి ఐదేళ్లకోసారి పోలీసులకు బదిలీ అవుతుంటాయి. ఈసారి కాస్త ఆలస్యమైనప్పటికీ ఈనెల 22న బదిలీల జాబితా వెలువడనుందని జిల్లా పోలీసు కార్యాలయంలో కొందరు చెబుతున్నారు. ఎవరెవరికి ఎక్కడికి బదిలీ చేయాలన్న దానిపై జిల్లా పోలీస్‌బాస్ జాబితాను సిద్ధం చేసుకున్నట్టు తెలిసింది. అన్ని పోలీస్‌స్టేషన్ల నుంచి ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి, ఆయా స్టేషన్లలో ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న వారు ఎంతమంది ఉన్నారు, ఎవరు అక్రమాలు, అవినీతికి పాల్పడుతున్నారు, సమర్ధంగా ఎవరు పనిచేస్తున్నారు, జిల్లా పోలీసు కార్యాలయంలో ఎంతమంది పాతుకుపోయారు, పాస్‌పోర్టు విధుల్లో ఎంతమంది ఉన్నారు తదితర వివరాలను తెప్పించుకున్నారని ఆ శాఖలో కొందరు గుసగుసలాడుకుంటున్నారు. చాలా రోజుల నుంచి పోలీసులు బదిలీల కోసం ఎదురుచూస్తున్నారు. విద్యాసంస్థలు తెరుచుకున్న తర్వాత బదిలీలు అయితే తమ పిల్లలకు ఏ పాఠశాలల్లో చేర్పించాలి, అద్దెకు ఇళ్లను తీసుకోవాలి తదితర సమస్యలు ఉంటాయి. ఇవన్నీ ఆర్ధికంగా ముడిపడి ఉన్న అంశాలే. ఎస్పీగా కేవీ మహేశ్వరరెడ్డి శ్రీకాకుళంలో బాధ్యతలు తీసుకున్న తర్వాత డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలకు బదిలీలు అయ్యాయి. అయితే కేవలం పోలీసు సిబ్బందికి మాత్రం బదిలీ ప్రక్రియ ప్రారంభం కాలేదు. పక్క జిల్లాల్లో బదిలీలు అయినప్పటికీ ఇక్కడ మాత్రం ఇంకా ఈ ప్రక్రియలో జాప్యమవుతోంది. పోలీసుల బదిలీల ప్రక్రియకు సంబంధించి జాబితా ఆయన టేబుల్‌పై ఉందని జిల్లా పోలీసు కార్యాలయంలో కొందరు అధికారులు చెబుతున్నారు. ఈనెల 22న పోలీసులకు బదిలీ అయ్యే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్లలో సిబ్బంది కొరత ఉంది. జిల్లా పోలీసు కార్యాలయంలో సిబ్బంది అవసరానికి మించి ఉన్నారు. కొందరు అనారోగ్యం, పాస్‌పార్టు, తదితర కారణాలు చెప్పి జిల్లా పోలీసు కార్యాలయంలో తిష్ట వేసుకుని కూర్చున్నారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో నివాసముంటున్నవారే ఎక్కువగా జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్నారు. వీరు ఇతర పోలీస్‌స్టేషన్లకు వెళ్లేందుకు ఆసక్తి కనబరచడం లేదు. కొందరు ఆ శాఖలోని ఉన్నత ఉద్యోగులకు, కార్యాలయంలో ఉన్న అధికారులను మంచి చేసుకుని ఇక్కడి నుంచి కదలడం లేదు. అయితే ఎక్కువ కాలం తిష్ట వేసుకున్న వారు ఇక్కడి నుంచి కదలకుండా ఎమ్మెల్యేలు, మంత్రుల నుంచి సిఫార్సు లేఖలను బాస్ ముందుకు తీసుకువెళ్లినా ఆయన వాటిని పక్కన పెట్టేసినట్టు జిల్లా పోలీసు కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో తమకు బదిలీలు తప్పవని తిష్టవేసిన వారు అనుకుంటున్నారు.

* ఇచ్ఛాపురం పట్టణ టీడీపీ అధ్యక్షులుగా ఎన్నిక
* 8 ఓట్లు మెజారిటీతో గెలుపు
* ఒక్క ఓటు మెజారిటీతో కార్యదర్శిగా కోటి ఎన్నిక
* ఇద్దరు పరిశీలకులతో ఎన్నికల నిర్వహణ

## తవిటయ్యకే..

# గోల్డెన్ ఛాన్స్







**ఇచ్ఛాపురం, జూన్ 18 (వార్త):** మున్సిపల్ ఎన్నికలను తలపించేలా ఉత్కంఠ రేకెత్తించిన ఇచ్ఛాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నికలు ఇద్దరు పరిశీలకులు పర్యవేక్షణలో సాగాయి. హోరా హోరీ పోరులో అమీన్ సాహెబ్ పేటకి చెందిన మూడో వార్డు కౌన్సిలర్ పత్రి తవిటయ్యకు గోల్డెన్ ఛాన్స్ వరించింది. అధ్యక్షుడిగా 8 ఓట్లు మెజారిటీతో గెలుపొందారు. ప్రస్తుత అధ్యక్షుడు కాళ్ల ధర్మరావు తనయుడు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు కాళ్ల జయదేవ్‌పై పోటీలో గెలుపొందారు. 23 వార్డులకు గాను ఆరుగురు పార్టీ కౌన్సిలర్ లు, 17మంది వార్డు ఇన్ ఛార్జిలతో పాటు కొత్తగా తెరపైకి సీనియర్‌ల పేరుతో మరో ఐదుగురు ఎక్స్ ఆఫీసియో సభ్యులు ఆకస్మికంగా ప్రత్యక్షమైయ్యారు. సదనందా పండా, సాలీనా ఢిల్లీ, దనపాన సత్యం, కడియం రాజ గోపాల్ ఆచారి, తెలుకల శ్రీనివాస్ సాహు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 28 ఓట్లకు గాను జై దేవ్‌కు 10 ఓట్లు, తవిటయ్యకు 18 ఓట్లు వచ్చినట్లు పరిశీలకులు తెలిపారు. పరిశీలకులుగా మొదలవలస రమేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పీరుకట్ల విఠల్‌లు ఎన్నికల ప్రక్రియ ఎమ్మెల్యే బెందాలం అశోక్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఒక్కొక్కరిని గదిలోకి పిలిచి అభిప్రాయం తీసుకున్నారు. గతంలో పోటీకి పేర్లు ఇచ్చిన నాగరాజు పాత్రో, నందికి జానీ, కొర్రాయి ధర్మరాజులు రేసు నుండి తప్పుకున్నారు. దీంతో ద్విముఖ పోటీ నెలకొంది. యాదవ సామాజిక వర్గానికి వారే తలపడ్డారు. ఇక ప్రధాన కార్యదర్శి పదవి కూడా ఇదే తరహాలో పోటీ నెలకొంది. దీంతో ఈ స్థానానికి కూడా ఎన్నిక అనివార్యం అయ్యింది. ఆ స్థానానికి నందిగం కోటి, బత్తిన కృష్ణయ్య, బుగత జగన్‌లు పోటీ పడ్డారు. ప్రస్తుత కార్యదర్శి నందికి జాని ఈ పదవి కూడా ఆశించారు. మూడు పర్యాయాలు దాటడంతో పోటీకి అనర్హతతో ఆయన బరిలోకి దిగలేదు. త్రిముఖ పోటీలో కృష్ణయ్య, జగన్ లకు చెరో 9 ఓట్లు రాగ, కోటికి 10 ఓట్లు వచ్చాయని పరిశీలకులు ప్రకటించారు. దీంతో ఒక్క ఓటు తేడాతో కోటి ప్రధాన కార్యదర్శిగా గెలుపొందారు. రెండు నెలలుగా ఉత్కంఠ రేకెత్తించిన అధ్యక్ష కార్యదర్శి ఎన్నికలకు ఎట్టకేలకు తెరపడింది.

## జాబ్‌మేళాలో 25 మంది ఎంపిక

**శ్రీకాకుళం, జూన్ 18(వార్త):** శ్రీకాకుళంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల, లో బుధవారం ఎంఎస్ఎన్ లేబరేటరీస్ వారు నిర్వహించిన జాబ్ మేళాలో 50 మంది పాల్గొనగా 25 మంది ఎంపికైనట్లు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.శ్రీరాములు తెలిపారు. ఎంపికైన వారికి ఆయన నియామక పత్రాలను అందచేసి అభినందించారు. కార్యక్రమంలో జేకేసీ కోఆర్డినేటర్ మణికుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు శ్రీనివాస్ పాత్రో, సూరిబాబు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా గ్రంథాలయానికి ఆధునిక రూపం

**-కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు**

**చొరవతో ఏఏఐ నిధులు**

**-జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్**

**శ్రీకాకుళం, జూన్ 18(వార్త):** శ్రీకాకుళంలోని ప్రభుత్వ గ్రంథాలయాన్ని ఆధునికంగా తీర్చిదిద్దేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులను అందించనుందని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. ఈ అభివృద్ధి ప్రణాళికకు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేసిన అభ్యర్థన మేరకు ఏఏఐ ముందుకు వచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలోనే ఒక ప్రముఖ మోడల్ గ్రంథాలయంగా శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామని జేసీ పేర్కొన్నారు. విద్యార్థులు, పాఠకులకు ఉపయోగపడే సౌకర్యాలతో ఇది స్టేట్ ఆఫ్ ఆర్ట్ గ్రంథాలయంగా అభివృద్ధి చేయబడుతుందని ఆయన వెల్లడించారు. ఈ నిధులను జిల్లా పాలనా యంత్రాంగమే వినియోగించనుందని, ఎలాంటి ప్రైవేటీకరణ అంశం ప్రస్తావనకే రాలేదని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రంథాలయం పూర్తి స్థాయిలో ప్రభుత్వ యాజమాన్యంలోనే ఉంటుందని, ఇప్పటికే ప్రజా ఆస్తిగా ఉన్న ఈ గ్రంథాలయం భవిష్యత్తులో కూడా అలాగే కొనసాగుతుంద`న్నారు. గ్రంథాలయం ప్రైవేటీకరణ చేస్తారనే అసత్య ప్రచారాలు నమ్మవద్దని ఖాన్ తేల్చి చెప్పారు. గ్రంథాలయ అభివృద్ధి పూర్తయిన తర్వాత విద్యార్థులకు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఇది ఎంతో ఉపయోగపడే కేంద్రంగా మారుతుందని జేసీ ఆశాభావం వ్యక్తం చేశారు.



# చెవిరెడ్డి అరెస్టు ప్రభుత్వ బరితెగింపు : కృష్ణదాస్



**శ్రీకాకుళం, జూన్ 18(వార్త):** వైఎస్సార్సీపీ ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేసిన మద్యం విధానంపై కుట్రాత్మకంగా రెడ్‌బుక్ ఆధారంగా తప్పుడు కేసు నమోదు చేసి, ప్రజా నేతలను వేధించడమే లక్ష్యంగా కూటమి సర్కార్ అరాచకానికి పాల్పడుతోంది. ఈ కుట్రలో భాగంగానే శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారిని అక్రమంగా అరెస్టు చేసిన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. అబద్ధపు వాంగ్మూలాలు, తప్పుడు సాక్ష్యాలతో కుట్ర పన్నుతూ, చంద్రబాబు ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యాన్ని పాడు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. బెంగళూరులోని విమానాశ్రయంలో చెవిరెడ్డి గారిని అదుపులోకి తీసుకునే వరకు వారు ఈ కేసులో నిందితులుగా నమోదు కాలేదు. అయినా వారిపై లుక్ అవుట్ నోటీసులు జారీ చేసి అడ్డుకోవడం నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. ఇప్పటికే చెవిరెడ్డి గారు పలుమార్లు ప్రకటించినట్లు తాను ఎప్పుడైనా విచారణకు సిద్ధమని, చిన్న ఉద్యోగులను ఇబ్బంది పెట్టకండని, తాను పారిపోవడం లేదని మీడియా ద్వారా స్పష్టం చేశారు. అయినప్పటికీ సిట్ రహస్యంగా చర్యలు చేపట్టి లుక్ అవుట్ నోటీసులతో అరెస్ట్ చేయడం నిందనీయం. ఇది చంద్రబాబు సర్కార్ బరితెగింపు పాలనకు, ప్రజాస్వామ్య పరిరక్షణపై జరిపే పోరాటాలను అణిచివేయాలన్న కుట్రకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ అరెస్ట్‌ను తక్షణమే ఉపసంహరించాలి. ప్రజా స్వరాన్ని అణచే ప్రయత్నాన్ని ఏమాత్రం సహించం. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ పోరాటం కొనసాగుతూనే ఉంటుంది.

# యోగాంధ్రపై ఎమ్మెల్యేల సమీక్ష

**నరుబుజ్జిలి, జూన్ 18(వార్త):** సరుబుజ్జిలి ఎంపీడీఓ కార్యాలయం నందు ఎమ్మెల్యే కూన రవికుమార్.. ప్రత్యేక పరిశీలకుడు, పెదన ఎమ్మెల్యే కాగితపల్లి కృష్ణప్రసాద్‌తో కలిసి బుధవారం 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవానికి సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. రూట్‌మ్యాప్, టైమ్‌టేబుల్, సౌకర్యాలు వంటి విషయాలను వివరించారు. ఈ సమీక్షకు గైర్హాజరైన 21 మంది సిబ్బందికి షోకాజ్ జారీ చేయాలని ఎంపీడీవో పావనికి ఆదేశించారు. కార్యక్రమంలో డీసీసీబీ అధ్యక్షుడు శివ్వాల సూర్యనారాయణ, మండల టీడీపీ అధ్యక్షుడు అంబళ్ల రాంబాబు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నందివాడ గోవిందరావు పాల్గొన్నారు.



**ఎంపీడీవో పనితీరుపై అసంతృప్తి**

ఈ సమీక్ష బుధవారం సాయంత్రం 3గంటలకు జరగనుండగా..ఉదయం 11 గంటలైనా మండల సిబ్బంది రెండంకెలకు మించి రాకపోవడం గమనార్హం. ఎంపీడీవో ఉదయం 11.20 గంటల వరకు కార్యాలయానికి చేరకుంటే..ఉద్యోగులు ఎలా సమయపాలన పాటిస్తారు. ప్రత్యేక అధికారిణిని, బస్ ఇన్‌చార్జిని నియ మించకపోవడంపై ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం నియమించాలని ఆదేశించారు. ప్రత్యేక పరిశీలకుడు, ఎమ్మెల్యే కాగితాపల్లి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఆమదాలవలస నియోజకవర్గంలో మూడు మండలాలు చూశామని, ఎక్కడా ఇలాంటి పరిస్థితి లేదని ఎంపీడీవో, సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

# సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేర్చేవరకు పోరాటం

**సంతబొమ్మాళి, జూన్ 18(వార్త):** గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి నేతలు సూపర్ సిక్స్ తో పాటు 180కి పైగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు పోరాటాలు ఆగవని సంతబొమ్మాళి మండలం జడ్పీటీసీ, వైసీపీ నాయకులు పాల వసంత రెడ్డి స్పష్టం చేశారు. జగన్ అంటే నమ్మకం..చంద్రబాబు అంటే మోసం' పుస్తకాన్ని మంగళవారం వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మండలంలోని హనుమంతు నాయుడు పేట వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలతో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు పాల వసంతరెడ్డి మాట్లాడుతూ కూటమి ఏడాది పాలలో ప్రజలను అన్ని విధాలా మోసం చేసారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అభివృద్ధి చేయకపోగా, వారు చేసిన మోసాలను, అరాచకాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెట్టారని చెప్పారు.కూటమి ఏడాది పాలనంతా విధ్వంసమేనని ధ్వజమెత్తారు. ఇచ్చిన ఏ ఒక్క హామీనీ కూటమి ప్రభుత్వం అమలు చేయ లేదని విమర్శించారు. అంబేడ్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేశారని, దీనికి సంబంధించిన వాస్తవాలు,ఆధారాలతో ఈ పుస్తకం రూపొందిందని చెప్పారు.మోసపు హామీలు, అబద్ధపు మాటలతో మభ్యపెట్టి రాష్ట్ర ప్రజలకు ఏవిధంగా వెన్నుపోటు పొడిచారో ఈ పుస్తకంలో వివరించారని తెలిపారు. మహిళలకు ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం అంటున్నారని, దీనిలో చంద్రబాబు ఎన్ని మతలబులు పెడతారో వేచి చూడాలని అన్నారు.ఏ మెలికా పెట్టకుండా ఆయన ఏ ఒక్క పథకమూ అమలు చేయరని, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చెప్పి,ఒక్కటి మాత్రమే ఇచ్చారని అన్నారు. గత ఏడాది ఇవ్వాల్సిన మరో రెండు సిలిండర్లు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు.18 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలకు ప్రతి నెలా రూ.1,500 ఇస్తామన్న హామీ కూడా అమలు చేయ లేదన్నారు. రైతు భరోసా, నిరుద్యోగ భృతి వంటి హామీలను పక్కన పెట్టారన్నారు. గత ఏడాది ఎగ్గొట్టిన తల్లికి వందనం, రైతు భరోసా వంటివి కూడా చెల్లించాలని డిమాండ్ చేశాడు.లేకుంటే ప్రజల తరపున పోరాడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బుడ్డా మోహన్ రెడ్డి ,పిట్ట పాపారావు ,గిన్నీ ప్రకాష్ ,నీలకంఠం తతిదారులు పాల్గున్నారు.






## కళాశాలకు స్టీల్ ప్లేట్లు వితరణ

**నరసన్నపేట, జూన్ 18(వార్త):** నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థి తల్లిదండ్రులు స్టీల్ ప్లేట్లు వితరణ చేశారు. కంబకాయ గ్రామానికి చెందిన చిరినెల్లి వెంకటరమణ తమ కుమారుడు చిరినెల్లి వంశీ ఇదే కళాశాలలో హెచ్ఈసీ గ్రూపు చదివి అత్యుత్తమ మార్కులు సాధించడంతో ప్లేట్లు వితరణ చేసినట్లు తెలిపారు. చరిత్ర సబ్జెక్టులో 100కి 95 మార్కులు రావడంపై అధ్యాపకులు రుంకు సోమశేఖర్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. చిరినెల్లి వంశీ ఆర్ట్స్ గ్రూపులో 76 శాతం మార్కులు సాధించడంపై ప్రిన్సిపాల్ మరపట్ల పవన్ హర్షం వ్యక్తం చేశారు. లైబ్రరీ అధ్యాపకులు వదనగిరి, మల్లేశు, శాంతారావు, రాంప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్యే పేరిట పూజలు



**శ్రీకాకుళం, జూన్ 18(వార్త):** ఎమ్మెల్యే గొండు శంకర్ పుట్టినరోజు సందర్భంగా బలగ ఆదివారంపేట అయ్యప్ప ఆలయంలో టీడీపీ యువ నాయకుడు రెడ్డి శివన్నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కోర్టు బిల్డింగ్, షాదీఖానా మంజూరు చేయండి



**పలాస, జూన్ 18(వార్త):** శ్రీకాకుళం విచ్చేసిన న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ని శ్రీకాకుళంలో బుధవారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మర్యాదపూర్వకంగా కలిశారు. పలాస కోర్టుకు నూతన భవనం, ముస్లిమ్స్‌కు షాదీ ఖానా మంజూరు చేయాలని మంత్రిని కోరారు.

## వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరించిన కృష్ణచైతన్య



**సారవకోట, జూన్ 18(వార్త):** సారవకోటలో వైసీపీ మండల ముఖ్యనాయకులతో కలిసి యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య బుధవారం వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరించారు. మండల అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, జిల్లా కార్యదర్శి యాళ్ల శ్యాంసుందర్‌రావు, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు పల్లి కృష్ణారావు, మండల ఉపాధ్యక్షులు బొంగు కొండయ్య, సర్పంచులు బాడాన కృష్ణారావు, ఇసై షణ్ముఖ, మండల కార్యవర్గ సభ్యులు గద్దిబోయిన గోవింద, గొర్లె ఢిల్లీశ్వరరావు, కోరాడ అప్పయ్య, కత్తిరి అప్పలనాయుడు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు గెల్లంకి వెంకటరావు, కాళ్ల సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

**ఇచ్ఛాపురం, జూన్ 18(వార్త):** కేదారిపురం గ్రామానికి చెందిన గిరిధర్ శెట్టి కుమారుడు రాజేష్ శెట్టి ఇటీవల అకాల మరణం చెందారు. దీంతో.. తోటి స్నేహితులు, గ్రామస్తులు రూ.51200 ఇవ్వగా, గల్ఫ్ ఫౌండేషన్ వారు రూ.30000 కలిపి రూ.81,200లు ఆ కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## యోగా పీజీ, డిప్లొమా కోర్సుల్లో చేరికకు
# దరఖాస్తుల ఆహ్వానం

**ఎచ్చెర్ల, జూన్ 18(వార్త):** యోగా పీజీ డిప్లొమా, ఆరు నెలల డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి డా.బీఆర్ఏయూ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. వచ్చే నెల 12వ తేదీ వరకూ వీటిని స్వీకరించనున్నారు. డిగ్రీ అర్హత కలిగిన వారు పీజీ డిప్లొమా కోర్సులోకి, ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన వారు డిప్లొమా కోర్సులో జాయిన్ అయ్యేందుకు అర్హులని వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత తెలిపారు. 'రిజిస్ట్రార్, డా. బీఆర్ఏయూ' పేరిట రూ.200లను ఆన్‌లైన్‌లో చెల్లించి దరఖాస్తు నకలుతో పాటు విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లు, ఆధార్, కుల తదితర పత్రాల నకళ్లను జత చేసి వర్సిటీలోని యోగా అండ్ ఫిటెనెస్ మేనేజ్మెంట్ విభాగానికి నేరుగా అందజేయాలని ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ విభాగ సమన్వయకర్త కె.వి.ఎన్.మూర్తి, 9603699414ను సంప్రదించాలని రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత సూచించారు.




## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

**-కలెక్టర్ కు ఏపీయూడబ్ల్యూజే వినతి పత్రం**

**శ్రీకాకుళం, జూన్ 18(వార్త):** ప్రైవేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ తగిన ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఏపీయూడబ్ల్యూజే, స్మామ్నా జిల్లా నాయకత్వం అభ్యర్థించింది. బుధవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో ఈ మేరకు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావుకు యూనియన్ల నాయకత్వం బృందం వినతి పత్రం సమర్పించింది. వివిధ జిల్లాల కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారుల ద్వారా ప్రైవేటు విద్యాసంస్థలకు తగిన ఆదేశాలు జారీ చేయించారని గుర్తుచేస్తూ, అయ్యా జిల్లాల కలెక్టర్లు ఇచ్చిన ఆదేశాల ప్రతులను వినతిపత్రంతో జత చేశారు. కలెక్టర్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకువచ్చి, తప్పకుండా న్యాయం చేస్తానని డిఆర్ఓ వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు. ఆయనను కలిసిన వారిలో ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్ .ఈశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు సిహెచ్ జగదీష్, స్మామ్నా జిల్లా అధ్యక్షుడు సున్నం చిన్నారావు, గరిమెళ్ళ ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఎస్. నవ చైతన్య, కోశాధికారి చౌదరి సత్యనారాయణ ఉన్నారు.

## విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ



**పోలాకి, జూన్ 18(వార్త):** ఈదులవలస గ్రామంలో గల ఆదర్శ పాఠశాలలో గల విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పుస్తకాల కిట్లను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన పంపిణీ చేశారు. కూటమి ముఖ్య నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యాంత్రీకరణ పద్ధతిలో సాగు సులభం




**సరుబుజ్జిలి, జూన్ 18(వార్త):** వెన్నెలవలస గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సీనియర్ ఏరియా మేనేజర్ పి.తవిటినాయుడు మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులుకు అనుకూలంగా రైతులు వ్యవసాయ సాగు విధానంలో మార్పులు చేసుకోవాలన్నారు. యాంత్రీకరణ సాగు ద్వారా ఆరు తడి పంటను సాగు చేసుకుంటే తక్కువ పెట్టుబడితో అధిక దిగిబడులు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో సరుబుజ్జిలి మండల సమన్వయకర్తలు అత్తులూరి లావణ్య, పాతిని శ్రీనివాస్‌రావు, శివ్వాల కుమారి, రైతులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్.. మోదీ లక్ష్యం

**పలాస, జూన్ 18(వార్త):** ప్రధాని నరేంద్ర మోదీ 11 ఏళ్ల పరిపాలన పూర్తి చేసుకొన్న సందర్భంగా నిర్వహించిన మండల సంకల్ప సభలో ముఖ్య అతిథి పైడి వేణుగోపాలం మాట్లాడుతూ మో.. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్, సబ్ కా విశ్వాస్ నినాదంతో దేశాన్ని అభివృద్ధి రంగంలో పరుగులు పెట్టిస్తున్నార న్నారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు పొట్నూరు తారకేశ్వరరావు, ప్రోగ్రామ్ ఇంచార్జి జిల్లా యువ మోర్చా అధ్యక్షులు బూరె నరేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి, పలాస ఇచ్ఛాపురం ఇంచార్జి పాలవలస వైకుంఠరావు, జిల్లా ఉపాధ్యక్షుడు కె.బాలకృష్ణ, సీనియర్ బీజేపీ నాయకులు కంచరాన బుజ్జి, సీనియర్ నాయకులు పైలా రాజారత్నం నాయుడు, హనుమంతు రామారావు, నీటి సంఘాల అధ్యక్షులు ఎస్.మురళి, గొంటి అప్పారావు, తమ్మినాన మాధవరావు, అన్నెపు వైకుంఠరావు, కోమటూరి పాపారావు, తమ్మినాన సుధాకర్, బి.హరికృష్ణ, రట్టి లక్ష్మణకుమార్, బి.షణ్ముఖరావు, శ్యాంరెడ్డి, పి.హరి, సనపల సంగంనాయుడు, దువ్వాడ రామారావు తదితరులు పాల్గొన్నారు.



# వెలుగు ఏపీఎం అవినీతిపై విచారించండి

**-మండల సమావేశంలో వాడీవేడి చర్చ**

**-ధ్వజమెత్తిన ఎంపీటీసీ చక్రవర్తి రెడ్డి**

**-అధికారుల పక్షాన నిలబడిన సర్పంచ్ జోగారావు**

**- కమిటీ వేసి విచారణ చేయాలని**

**దక్కత ఏకాంబరి దేవి సూచన**



**ఇచ్ఛాపురం, జూన్ 18(వార్త):** వెలుగు ఏపీఎం సనపల ప్రసాదరావు అవినీతి పై విచారణ చేయాలని ఎంపీటీసీ మాసుపత్రి చక్రవర్తి రెడ్డి ధ్వజమెత్తారు. ఎంపీపీ బోర పుష్ప అధ్యక్షతన బుధవారం మండల సాధారణ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నర్తు రామారావు హాజరయ్యారు. వెలుగు ఏపీఎం ప్రసాదరావు అవినీతికి పాల్పడ్డారని చక్రవర్తి ఆరోపించారు. గ్రామంలో సీఎఫ్ లు వద్ద స్త్రీ నిధి రుణాలు పేరుతో వసూలులకు పాల్పడుతున్నారని, అవినీతికి పాల్పడిన సీఎఫ్ లను వేరే మండలాల్లో నియమిస్తున్నారని అన్నారు. సొంత మేనల్లుడిని కంప్యూటర్ ఆపరేటర్‌గా నియమించుకున్నారని చెప్పారు. కొత్తగా విధుల్లో చేరిన సీఎఫ్‌ల నుంచి రూ.8 వేల గౌరవ వేతనం ట్రైనింగ్ పేరుతో చెల్లించకుండా ఖాతాల్లో వేసి తన జేబులోకి తీసుకుంటున్నారని ఆరోపించారు. వెలుగులో జరిగిన రూ.45 లక్షల అవినీతి బాగోతంపై జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశానని చెప్పారు. ఈ విషయంపై కేసుపురం సర్పంచ్ గుజ్జు జోగారావు మాట్లాడుతూ అధికారులను నిండు సభలో నిరాధార ఆరోపణలు చేసి నిందించడం తగదన్నారు. అధికారుల తీరుపై ఫిర్యాదు చేస్తుండడంతో గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కాకుండా నిలిచిపోతున్నాయన్నారు. ఈ విషయమై ఎంపీటీసీ, సర్పంచ్‌ల మధ్య సభ హక్కులపై వాడీవేడి చర్చ జరిగింది. ఈదుపురం సర్పంచ్ నర్తు ప్రసాదు ఇచ్చిన వివరణతో బిర్లాంగి ఎంపీటీసీ దక్కత ఏకాంబరదేవి కలుగజేసుకొని అవినీతిపై విచారణకు కమిటీ వేయాలని సూచించారు. సభ్యుల సభా హక్కులపై ఎంపీడీవో రామారావు ఇచ్చిన సమాధానాన్ని సంతృప్తి చెందక చక్రవర్తిరెడ్డి వాకౌట్ చేశారు. మూడు వందల యూనిట్లు విద్యుత్ పేరుతో చాలా మందికి తల్లికి వందనం నిలిపివేశారని వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, సర్పంచులు పాతిర్ల రాజశేఖర్ రెడ్డి, నర్తు వరప్రసాద్ నిలదీశారు. ఎలక్ట్రికల్ ఏఈ కిల్లి గోవిందరావు మాట్లాడుతూ మండలంలో ఎక్కడ 3 వందల యూనిట్లు కరెంటు దాటిన వారు పేదలు లేరని అలా జాబితాలోకి పేరు వస్తే తాను సరి చూసి స్టేట్మెంట్ ఇస్తానని చెప్పారు. అంగన్వాడీలో కార్యకర్తలు పాలు, గుడ్లు రేషన్ సరుకులు బహిరంగ మార్కెట్లో విక్రయిస్తున్నారని బంధువులకు పంచుకుంటున్నారని వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, దక్కత ఏకాంబరి దేవి ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ లోగా చానల్లో మరమ్మతులు పూర్తి చేయాలని ఇరిగేషన్ ఏ ఈ ఎమ్మెస్ పాణిగ్రహిని ఏకాంబరదేవి కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చిన ఈదుపురం గ్రోయిన్ పరిస్థితి ఏమిటి అని సర్పంచ్ నర్తు వరప్రసాద్ ప్రశ్నించారు. మండలంలో విత్తనాలు సరఫరా ఎంతవరకు జరిగిందని కారంగి మోహన్‌రావు, ఏకాంబరి ప్రశ్నించారు మండలంలో అన్నదాత సుఖీభవ పథకం కోసం 20 శాతం మందికి కూడా ప్రక్రియ పూర్తి కాలేదని దున్న గురుమూర్తి అన్నారు. సన్యాసిపుట్టుగా రేషన్ కార్డుదారులు కేసుపురం డిపోకు వెళ్తున్నారని జోగారావు చెప్పారు. తల్లికి వందనం అనర్హులు ఈనెల 20 లోగా గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయాలని ఎంఈవో అప్పారావు చెప్పారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, సభ్యులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసిన కమిషనర్



**పలాస, జూన్ 18(వార్త):** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో కాశీబుగ్గ బస్టాండ్ వద్ద గల "అన్న క్యాంటీన్" ను బుధవారం మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు మధ్యాహ్నం భోజన సమయంలో అకస్మాత్తుగా సందర్శించి, క్యాంటీన్ నిర్వహణ, పారిశుధ్యం, ఆహార నాణ్యతలను నిశితంగా పరిశీలించారు. బెనిఫిషియర్స్ తో క్యాంటీన్లో ఆహార నాణ్యత, రుచులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్ కు ఆహారం కొరకు విచ్చేసిన పేద ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా నాణ్యమైన ఆహారాన్ని, సేవా భావంతో అందించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని సిబ్బందిని ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష, ఇక్కడ అన్న క్యాంటీన్లో అందిస్తున్న ఆహార నాణ్యతను, లభ్యతను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారని, లబ్ధిదారుల ఫోన్ నెంబర్లను, ఆహార టోకెన్లను కూడా ఆన్లైన్ చేస్తున్నామని తద్వారా ప్రభుత్వం కూడా క్యాంటీన్ నిర్వహణకు సంబంధించి, లబ్ధిదారుల ఫీడ్‌బ్యాక్‌ను తీసుకుంటుందని చెప్పారు.

# పలాసలో స్కేటింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలి

**పలాస, జూన్ 18(వార్త):** కూటమి ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని , క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నదని ఈ సందర్భంగా పలాసలో స్కెటింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలనీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కోరుతూ స్కెటింగ్ శిక్షకురాలు (ఇన్స్ట్రక్టర్) చంద్రావతి వినతి పత్రాన్ని పలాస నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దుర్గారావుకి అందజేశారు. విజయవాడలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ఐస్ స్కేటింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన పలాసకు చెందిన జక్కల తోషినీరాయ్ జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించిందని చెప్పారు. మూడో తరగతి చదువుతున్న ఈ చిన్నారి ఈనెల 25 నుంచి 28 వరకు ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో జరిగే పోటీల్లో పాల్గొననుందని చంద్రావతి తెలిపారు. పలాసలో స్కేటింగ్ పోటీలకు అనువైన ట్రాక్ నిర్మాణం చేపట్టాలని కోరారు.



# తక్షణమే పే స్కేలు అమలు చేయాలి



**పలాస, జూన్ 18(వార్త):** గ్రామ రెవెన్యూ సహాయకులకు తక్షణమే పే స్కేలు అమలు చేయాలని విఆర్ఏ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం విఆర్ఏలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత ఉన్న వీఆర్ఎలకు వీఆర్వో గా ప్రమోషన్లు ఇప్పించాలని కోరారు.. ఏళ్ల తరబడి నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఎలుగా నియమించాలని కోరారు. అటెండర్, నైట్ వాచ్మెన్ ప్రమోషన్ కోటాను 20% నుంచి 70%కు పెంచాలని, అక్రమ డ్యూటీలను రద్దు చేయాలన్నారు. దీని పై ఎమ్మెల్యే గౌతు శిరీష సానుకూలంగా స్పందించి విఆర్ఏ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేస్తున్న వారిలో వీఆర్ఏ సంఘం అధ్యక్షుడు సీహెచ్ లక్ష్మణరావు, కార్యదర్శి బి.తిరుపతిరావు, సీహెచ్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## విద్యుత్ సరఫరాలో రేపు అంతరాయం

**మందస, జూన్ 18(వార్త):** హరిపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఈ నెల 20న విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.యగ్నేశ్వరరావు, మందస ఏఈ ఎల్.యోగి చెప్పారు. హరిపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ అంబుగాం ఫీడర్ తో పాటు మందస సబ్ స్టేషన్ పరిధిలోని బోగాబంద 11కేవీ ఫీడర్ లకు అనుకుని ఉన్న చెట్లు, కొమ్మలు 20న(శుక్రవారం) తొలగించబడతాయన్నారు. ఆయా ఫీడర్ల పరిధిలో గల గ్రామాలైన అంబుగాం, తాళ్లభద్ర, రాణిగాం, లోహరిబంద, కొత్తపేట, ధర్మపురం, కొత్తూరు, గొల్లలపాలెం, కిల్లోయి, చిన్నబరంపురం, బొగాబంద తదితర గ్రామాల్లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.



# యోగా చైతన్యం ప్రపంచానికి చాటుదాం

**శ్రీకాకుళం, జూన్ 18(వార్త):** యోగాంధ్ర కార్యక్రమం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచింది. ఈ స్ఫూర్తితో యోగా ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిచెప్పే అరుదైన అవకాశం మనకొచ్చిందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. బుధవారం 80 అడుగుల రోడ్డు కూడలిలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగాంధ్రా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన యోగాసనాల అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించారు. చారిత్రక ప్రదేశాల్లో నిర్వహించిన యోగాంధ్రా కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రత్యేక దృష్టి సారించారని, ఆయుష్ విభాగం, యోగా గురువులు, శిక్షకులు, సాధకుల సహకారంతో ప్రతి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించా మన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నెల రోజుల పాటు ప్రజల భాగస్వామ్యంతో శ్రీకాకుళంలో యోగాంధ్రా ఉత్సవాల్లా సాగుతోందని తెలిపారు. ఈ నెల 21న విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా పట్ల విశేష ప్రాధాన్యం ఇస్తున్నారని గుర్తుచేశారు. మన శరీరం, మనసుపై నియంత్రణకు యోగా ఎంతో ఉపయోగకరమైన సాధనం. ఇది భారతీయ జీవన విధానంలో భాగమైపోయింది. ఒత్తిడిని జయించాలంటే యోగా తప్పనిసరని శంకర్ తెలిపారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ సహా అధికారుల కృషి అభినందనీయమని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంపై ప్రజలకు అపారమైన నమ్మకముందన్నారు. యోగాంధ్రా వేడుకలతో విశాఖలో సరికొత్త చరిత్ర లిఖించబోతోందని, శ్రీకాకుళం నుంచి పెద్ద సంఖ్యలో సాధకులు, ప్రజలు పాల్గొని జిల్లా సత్తా చాటాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ జన్మదినం కావడంతో శుభాకాంక్షలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. అన్ని విభాగాల జిల్లా అధికారులు, యోగా గురువులు, సాధకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా ఆర్ట్స్ ఆఫ్ లివింగ్ హెడ్ డాక్టర్ కె.అమ్మన్నాయుడు, జిల్లా పంచాయతీ అధికారి భారతీ సౌజన్య, ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ పి.జగదీష్, స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధి ఎస్.జోగినాయుడు, వాకర్స్ గవర్నర్ కొంక్యాన మురళీ పాల్గొన్నారు.

## యోగాతోనే ఆరోగ్యకర సమాజం

**-ఎమ్మెల్యే మామిడి గోవిందరావు**

**పాతపట్నం, జూన్ 18(వార్త):** మన దైనందిన జీవితంలో యోగా ముఖ్య పాత్ర పోషిస్తోంది. మానసిక ప్రశాంతతకు, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతగానో తోడ్పడుతుంది. యోగాను ప్రతీ ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించవచ్చని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. బుధవారం ఆయన పాతపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 న విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరగనున్న యోగా దినోత్సవంలో ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.





**ఇచ్ఛాపురం, జూన్ 18(వార్త):** జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో కార్యదర్శి, ముఖ్య కార్యనిర్వాహణాధికారి జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం జరిగింది. బుధవారం పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో సామూహిక యోగా అభ్యసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఎన్ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి వారు యోగాభ్యాసం చేశారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, పాఠశాల ప్రిన్సిపాల్ ఐ బి పి, హెడ్ మిస్ట్రెస్ రశీదా సుల్తానా మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిణి సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్‌ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు కైలాస్ కుమార్ పండా, రామచంద్రారెడ్డి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

### నరసన్నపేటలో..

**నరసన్నపేట, జూన్ 18(వార్త):** నరసన్నపేట ఆర్అండ్‌బీ బంగ్లాలో శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి.. యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం పై నియోజకవర్గ అధికారులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి పార్టీ జోనల్-1 కోఆర్డినేటర్ పెల్లకూరి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, క్లస్టర్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.





### సొండిపూడిలో విద్యార్థులకు యోగా శిక్షణ

**మందస, జూన్ 18(వార్త):** సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యోగాలో శిక్షణ ఇచ్చారు. ఈ నెల 21న అంతర్జాతీ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించే యోగాకు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. సుశిక్షితులైన విద్యార్థులతో యోగా డే సందర్భంగా ప్రదర్శన ఇవ్వనున్నట్టు ఉపాధ్యాయులు చెప్పారు. విద్యార్థులకు పీడీ ఎస్.విజయ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546